క్లుప్తంగా

చెట్టుకు మంటలను ఆర్పివేసిన ఫైర్ సిబ్బంది



ఎల్లారెడ్డి : మున్సిపల్ శివారులోని గండిమా సానిపేట గ్రామ శివారులో చెట్లకు అంటుకున్న మంటలను అగ్నిమాపక సిబ్బంది ఆర్పివేశారు. గుర్తు తెలియని వ్యక్తులు చెట్లకు నిప్పు పెట్టడంతో స్థానికులు గమనించి ఫైర్ సిబ్బందికి సమాచారం అందించడంతో వారు మంటలను ఆర్పివేశారు.

ఉచిత వైద్య శిబిరం




దోమకొండ : మండలంలోని గొట్టిముక్కుల గ్రామంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులను అందజేశారు. డాక్టర్ విక్రమ్ ఆధ్వర్యంలో పరీక్షలు చేసి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు రాజన్న జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజ్‌గౌడ్, డివిజన్ ఉపాధ్యక్షుడు నున్న లక్ష్మణ్, మండల అధ్యక్షుడు బుర్రి రవికుమార్, ఉపాధ్యక్షుడు ముదాం శంకర్ తదితరులున్నారు.

సీఎంకు సన్మానం



బాన్సువాడ : సీఎం రేవంత్‌రెడ్డిని శుక్రవారం హైదరాబాద్‌లో ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్ మర్యాదపూర్వకంగా కలిసారు. తనకు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చినందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, కార్పొరేషన్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి, డీసీసీ డెలిగేట్ మనోహర్, కాంగ్రెస్ నాయకులు బోడ భాస్కర్ తదితరులు ఉన్నారు.

వన నర్సరీల పరిశీలన



నిజాంసాగర్(జుక్కల్) : మండల కేంద్రంలోని బంజపల్లి జీపీలో వననర్సరీని శుక్రవారం ఎంపీడీవో గంగాధర్, తహసీల్దార్ భిక్షపతి పరిశీలించారు. వన నర్సరీల్లో మొక్కల పెంపకంతో పాటు వాటి సంరక్షణను వన సేవకులు జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. కార్యదర్శి నీరజ, కారోబార్ సాయిలు తదితరులు ఉన్నారు.

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): గర్భిణీలు పోషకాహారం తీసుకోవాలని సీడీపీవో సరిత అన్నారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాశన, అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్లు స్వరూప, లత, హారతి తదితరులున్నారు.

క్షయ వ్యాధిని తరిమేద్దాం



కామారెడ్డి టౌన్ : ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో ఆర్బీ నగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఇన్‌స్పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా టీబీ సీనియర్ ట్రీట్మెంట్ సూపర్‌వైజర్ చంద్రకాంత్ క్షయ వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, వైద్యం వివరాలను వివరించారు. సంస్థ కార్యదర్శి అమృత రాజేందర్, పాఠశాల హెచ్‌ఎం పద్మజ, ఏఎన్‌ఎం రజనిత, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఆశ కార్యకర్తలు అన్నపూర్ణ, మంజుల, మమత విద్యార్థులు పాల్గొన్నారు.

బీబీపేటలో..

బీబీపేట : టీబీ నియంత్రణకు ప్రతిఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని సూపర్‌వైజర్ శ్యాం కుమార్ అ న్నారు. జాతీయ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఆరోగ్య కార్యకర్తలు హరిప్రసాద్, రాజేశ్వరి, సుధారాణి, బాలమంజు, అరుణ, లక్ష్మి, హెచ్‌ఎం రామేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఖాతాల స్తంభనపై కాంగ్రెస్ నిరసన



మాచారెడ్డిలో నోటికి నల్లవస్త్రంతో నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

కామారెడ్డి రూరల్ : నేషనల్ యూత్ కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యూఐ సోషల్ మీడియా అకౌంట్లను స్తంభింప జేసిన బీజేపీ ప్రభుత్వం తీరును నిరసిస్తూ జిల్లా యూత్ అధ్యక్షుడు మహ్మద్ ఇలియాస్ ఆదేశాలతో, అసెంబ్లీ యూత్ ఇన్‌చార్జి ఐరేని సందీప్ సూచన మేరకు యూత్ కాంగ్రెస్ నాయకులు కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గాంధీ విగ్రహం వద్ద నోటికి మాస్కులు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తుల కిషన్, రాజేందర్ గౌడ్, రాజిరెడ్డి, స్వామి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మాచారెడ్డిలో..

మాచారెడ్డి : కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యూఐ సోషల్ మీడియా ఖాతాలను కేంద్ర ప్రభుత్వం స్తంభింప జేసిన కారణంగా శుక్రవారం మాచారెడ్డి మండలం ఘన్‌పూర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు నోటికి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజిరెడ్డి మాట్లాడారు. రాబోవు ఎన్నికల్లో ఓడి పోతామనే భయంతో బీజేపీ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారి యర్ల ఖాతాలను స్తంభింప చేయడం సిగ్గు చేట న్నారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యూఐ మండల శాఖ అధ్యక్షుడు బద్రి, నాయకులు సంతోష్, రవి, సుధాకర్, లక్ష్మణ్, అజయ్, సంతోష్ రెడ్డి, సత్యం, సమీర్, అబ్బాస్ ఉన్నారు.



చిన్నమల్లారెడ్డిలో..



దోమకొండలో..

దోమకొండలో..

దోమకొండ : మండల కేంద్రంలో చేతులకు సంకెళ్లు, నోటికి గుడ్డ కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన చేసిన అనంతరం యూత్ కాంగ్రెస్ కామారెడ్డి అసెంబ్లీ అధ్యక్షుడు ఐరేని సందీప్ మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఎన్‌ఎస్‌యూఐ సోషల్ మీడియా ఖాతాలను నిలిపివేసిందన్నారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆశబోయిన శ్రీనివాస్, అసెంబ్లీ కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ ఫణీంద్ర, సహాయ కార్యదర్శి నరేష్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు రమేష్ తదితరులున్నారు.

ఉచిత విద్యకు దరఖాస్తుల ఆహ్వానం



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేవీఆర్

కామారెడ్డి టౌన్ : జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతి విద్యా మందిర్ హై స్కూల్ ఉచిత విద్య ప్రవేశాల కోసం నిర్వహించే పరీక్షకు సంబంధించిన వాల్ పోస్టర్లను శుక్రవారం కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల యజమాన్యం మాట్లాడుతూ 5 నుంచి 10వ తరగతి వరకు తమ పాఠశాలలో ఉచిత విద్యా ప్రవేశాల అర్హత కోసం ఈనెల 31వ తేదీన పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు బొడ్డు శంకర్, అశోక్ రావు, ప్రతాప్ గౌడ్, వీటీ. లాల్, ఎస్.ఎస్. దారి, హెచ్‌ఎం నాగభూషణం, నగేష్ పాల్గొన్నారు.

నీటిని పొదుపుగా వాడాలి



లింగంపేట(ఎల్లారెడ్డి): నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడాలని ఉపాధి కూలీలతో రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు ప్రతిజ్ఞ చేయించారు. శుక్రవారం ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భూగర్భ జలాల నిర్వాహణ, నియంత్రణ, సుస్థిరమైన అభివృద్ధిపై లింగంపేట మండలం పోతాయిపల్లి గ్రామ శివారులో ఉపాధి హామీ కూలీలకు నీటిని పొదుపుగా వాడాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మి, జిల్లా పశువైద్యాధికారి సింహారావు, కామారెడ్డి జిల్లా భూగర్భ జలాల శాఖ అధికారి సతీష్‌కుమార్‌యాదవ్, రిలయన్స్ ఫౌండేషన్ మేనేజర్ రాజు, డీపీవో వీరేశం, ప్రోగ్రామ్ అధికారి రాజు తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగులు లైఫ్ సర్టిఫికెట్లు ఇవ్వాలి



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు విఠల్‌రావు

కామారెడ్డి అర్బన్ : జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు, ఫ్యామిలీ పెన్షన్‌దారులు వెంటనే తాము జీవించి ఉన్నట్లు ఆన్‌లైన్ ధ్రువీకరణ చేసుకోవాలని సంఘం జిల్లా అధ్యక్షుడు నిట్టు విఠల్‌రావు కోరారు. శుక్రవారం లైఫ్ సర్టిఫికెట్ల విషయమై జిల్లా ట్రెజరీ అధికారితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇంకా 333 మంది విశ్రాంత ఉద్యోగులు లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించలేదన్నారు. సంఘం నాయకులు మల్లేషం, ఉపేందర్, కే.సర్వయ్య, ఆర్.మనోహర్, జి.నాగగౌడ్, మనోహర్, అర్జున్‌రావు, సత్యం మహమూద్ తదితరులు ప్రత్యేక శ్రద్ధతో లైఫ్ సర్టిఫికెట్లు అందించే విధంగా పనిచేస్తున్నారన్నారు.

సమయానుకూలంగా ఉపాధి పనులు



నిజాంసాగర్(జుక్కల్): వేసవి ఎండలు మండుతుండటంతో సమయానుకూలంగా ఉపాధి పనులు చేయాలని జుక్కల్ ఎంపీడీవో శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం జుక్కల్ మండలంలోని మైబాపూర్ గ్రామంలో కూలీలు చేస్తున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు పనులు చేయాలన్నారు. రోజు కూలీ రూ. 278 వచ్చేలా ఉపాధి పనులు చేయాలన్నారు. చిన్నారులను తీసుకురావొద్దని, తాగునీటి సదుపాయం కల్పించుకోవాలని సూచించారు. జీపీ కార్యదర్శి విజయ్, ఫీల్డ్ అసిస్టెంట్ మారుతి తదితరులు ఉన్నారు.

జుక్కల్ ప్రజల రుణం తీర్చుకుంటా..



కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

పెద్దకొడప్‌గల్(జుక్కల్) : తనకు ఓటేసి గెలిపించిన జుక్కల్ ప్రజల రుణం తీర్చుకుంటానని ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు అన్నారు. శుక్రవారం మండలంలోని విఠల్ వాడి, విఠల్ వాడి తండా, పోచారం తండా, శివాపూర్, బుర్గుపల్లి గ్రామాలలో విజయోత్సవ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సందర్భంగా ఆయా గ్రామాల్లోని పలువురు బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. 15ఏళ్లుగా హన్మంత్‌సింధే జుక్కల్‌లో అవినీతికే ప్రాధాన్యతనిచ్చారన్నారు. నియోజకవర్గంలో 184 గ్రామాలుంటే 167 గ్రామాలకు తాగు నీరు రావట్లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికలయ్యాక అన్నిసమస్యలకు పరిష్కారం చూపిస్తానన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి, నాయకులు మోహన్, శామప్ప పటేల్, మల్లప్ప పటేల్ తదితరులున్నారు.

దాహం తీరుస్తున్న చిన్నారులు



లింగంపేట(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని దస్తగిరి దర్గావద్ద మైనార్టీ చిన్నారులు చలివేంద్రం ఏర్పాటు చేశారు. చలివేంద్రం ఏర్పాటుతో ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగులు, రోడ్డుపై వెళ్లే వారు, చుట్టు ప్రక్కల కాలనీ వాసులకు చల్లటి తాగునీరు అందించి దప్పిక తీరుస్తున్నారు. అలాగే ప్రతి ఆదివారం ప్రత్యేకంగా పండ్ల జ్యూస్ ఉచితంగా అందిస్తున్నారు. కమ్రాన్, అతిక్, సమీర్, అఫ్రోజ్‌తో పాటు పలువురు చిన్నారులు చలివేంద్రం నిర్వహిస్తున్నారు.

బీజేపీని బలోపేతం చేయాలి



కార్యవర్గాన్ని సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలో శుక్రవారం వివిధ కమిటీలను ఎన్నుకున్నారు. కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా బొప్పాజివాడి ప్రభాకర్ రావు, ఉపాధ్యక్షులుగా రాంరెడ్డి భాస్కర్, వంగిటి రాజు, పెద్ద భైరవరెడ్డి, ఏనుగు సంజీవరెడ్డి, ప్రధానకార్యదర్శిగా సామల సంజీవరెడ్డి, కార్యదర్శులుగా బాదావత్ రాజు, సాకలి శంకర్, చిన్న బీర రాజు, కమలాకర్ రెడ్డి, కార్యవర్గసభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూంరావు, రమేశ్‌రెడ్డి, మోహన్‌రాజ్, జైపాల్‌రెడ్డి, నల్ల సత్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించాలి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జాజాల

ఎల్లారెడ్డి : బీఆర్‌ఎస్ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డిలో నిర్వహించిన బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వంద రోజుల్లో నెరవేర్చలేదని, అవన్నీ బూటకపు హామీలన్నారు. బీఆర్‌ఎస్ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ మాట్లాడుతూ తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధిచేస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జనార్దన్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి తదితరులున్నారు.

తైబజార్ కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం

- అడ్డగోలుగా వసూళ్లు
- ఈసారైనా పరిస్థితి మారేనా..?
- నేడు బాన్సువాడ తైబజార్‌కు వేలం



బాన్సువాడ మున్సిపాలిటీ కార్యాలయం

బాన్సువాడ : బాన్సువాడ తైబజారు అంటే అధికారులకు, పాలకవర్గ సభ్యులకు కల్పవృక్షంలా మారింది. బల్దియాకు వచ్చే ఆదాయంపై దృష్టి సారించాల్సిన అధికారులు 'మామూలు'గా తీసుకుంటున్నారు. ఈ సారి కొత్త కమిషనర్ రాకతోనైనా పరిస్థితి మారేనా అనే ఆలోచనలో పట్టణ వాసులు ఉన్నారు. బాన్సువాడ బల్దియా పరిధిలో మేకల సంత, వారంతపు సంత, రోజువారీ సంత, పశువుల దాఖాలకు ప్రతీ ఏడాది మార్చిలో తైబజారు వేలం పాట నిర్వహిస్తారు. గత ఏడాది మేకల సంత రూ.35.75 లక్షలు, వారంతపు సంత రూ.8.50 లక్షలు, రోజు వారీ సంత రూ.7 లక్షలకు వేలం పాటలో పాల్గొని ముగ్గురు కాంట్రాక్టర్లు తైబజారును దక్కించుకున్నారు. కాని నిబంధనలకు విరుద్ధంగా వసూళ్లకు పాల్పడుతున్నారు. మేకలు కొనుగోలు చేసేవారి వద్ద కూడా వసూళ్లకు పాల్పడుతున్నారు. ఈ విషయం తెలిసిన అధికారులు, పాలకవర్గం సభ్యులు కాంట్రాక్టర్‌కే వత్తాసు పలకడం గమనార్హం. గత ఏడాది రూ.35.75 లక్షలకు వేలం పాటలో మేకల సంతను దక్కించుకున్న ఇదే కాంట్రాక్టర్ ఇప్పటి వరకు బల్దియాకు ఎంత చెల్లించారో అధికారులు బయటపెట్టడం లేదు. గత ఏడాది తైబజారులో సంతలను దక్కించుకున్న వారందరు డబ్బులు చెల్లించారని అధికారులు నోటి మాటతో చెబుతున్నారు కానీ ఎప్పుడు ఎంత చెల్లించారో వివరాలు చెప్పడం లేదు. గత ఏడాది వేలం పాటకు హాజరై తైబజారును దక్కించుకున్న కాంట్రాక్టర్ బల్దియాకు ఒక్క రూపాయి బకాయి ఉండవద్దు. గతేడాది బకాయిని పూర్తిగా బల్దియాకు చెల్లించాకే మళ్లీ ఈ సారి వేలం పాటకు హాజరుకావాలి. ఈ ఏడాది బాన్సువాడకు కొత్తగా వచ్చిన కమిషనర్ రాకతోనైనా పరిస్థితి మారుతుందనే నమ్మకంతో పట్టణ వాసులు ఉన్నారు.

రైతులకు అండగా ఉంటాం



ఎంద్రియాల్‌లో మొక్కజొన్నను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ అన్నారు. తాడ్వాయి మండలంలోని వడగండ్ల వానకు నష్టపోయిన పంటలను శుక్రవారం పరిశీలించారు. తాడ్వాయి, ఎండ్రియాల్, బ్రహ్మాజీవాడి, క్రిష్ణాజీవాడి తదితర గ్రామాల్లో చేతికొచ్చిన పంటలు నేలకొరగడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. అధికారులచే పంటలను సర్వేచేయించి నష్టపరిహారం అందేలా చూస్తామన్నారు. ఈ సందర్భంగా ఎండ్రియాల్ గ్రామ శివారులో నేల కొరిగిన మొక్కజొన్న పంటను పరిశీలించారు. అనంతరం తాడ్వాయితో పాటు, బ్రహ్మాజీవాడి, క్రిష్ణాజీవాడిలో కూలిపోయిన ఇళ్లను పరిశీలించారు. తాడ్వాయిలో రేకులపల్లి లలిత, కీసరి బాలురాజు, కీసరి గంగమణి, నిర్మల,రాజమణి, క్రిష్ణాజివాడిలో కమ్మరివీరాచారీల ఇళ్లు కూలిపోగా ఇందిరమ్మ ఇళ్ల కింద ఒక్కొక్కరికి రూ. 5 లక్షల చొప్పున మంజూరు చేయిస్తానన్నారు. బ్రహ్మాజీవాడిలో బాధిత కుటుంబాలను పరామర్శించారు. మరికొంతమంది బాధితులతో మాట్లాడారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, అఖిల్‌రావు, జంగంరాజు, వెంకట్‌రాంరెడ్డి, శ్యాంరావు, షౌకత్‌అలీ, రాంచంద్రం, రాజయ్య, రాజు, రాజేశ్వర్‌రెడ్డి, లక్ష్మణ్ కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల నియామకం

నిజాంసాగర్(జుక్కల్): జుక్కల్ నియోజకవర్గంలోని ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులను నియమిస్తూ శుక్రవారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ శుక్రవారం ఉత్తర్వులను జారీ చేశారు. నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఎలె. మల్లికార్జున్, మహమ్మద్‌నగర్ మండల అధ్యక్షునిగా రవీందర్‌రెడ్డి, పిట్లం మండల అధ్యక్షునిగా సీహెచ్ హన్మాండ్లు, పెద్ద కొడప్‌గల్ అధ్యక్షుడిగా మహేందర్‌రెడ్డి, జుక్కల్ మండల అధ్యక్షునిగా మాలపాటి. సంజీవ్‌కుమార్, మద్నూర్ మండల అధ్యక్షుడిగా సాయిలు, డోంగ్లి మండల అధ్యక్షుడిగా బస్వరాజ్ పటేల్, బిచ్కుంద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా గంగాధర్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

రాజంపేట : నియోజకవర్గం రాజంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎర్ర ప్రణీత్‌రెడ్డి నియామకమయ్యారు. శుక్రవారం ఎమ్మెల్యే మదన్‌మోహన్ మండల అధ్యక్షుడిగా ఎర్ర ప్రణీత్, యూత్ అధ్యక్షుడిగా నల్మానీను నియమించారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఎస్సై సుధాకర్

నిజాంసాగర్(జుక్కల్) : సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణకు ఎంతగానో దోహదపడ్తాయని స్థానిక ఎస్సై సుధాకర్ అన్నారు. శుక్రవారం మహమ్మద్‌నగర్ మండలంలోని గున్కుల్ జీపీలో సీసీ కెమెరాలను ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు రమేష్ యాదవ్, కొరమండల్ సాయాగౌడ్, కాశీరెడ్డి, పోలీస్‌రాజు, మాజీ సేరాజు తదితరులున్నారు.

ఆధ్యాత్మికం

శబరిమాత ఆశ్రమంలో పూజలు



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని శబరిమాత ఆశ్రమంలో శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. శబరిమాత ప్రతిమ, దివ్యసమాధి, పాదుకలను రకరకాల పూలతో అలంకరించి పూజలు చేశారు. శబరిమాత చిత్రపటం, పాదుకలను పల్లకిలో ఉంచి ఆశ్రమం ఆవరణలో భక్తిశ్రద్ధలతో పల్లకీ సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం ఏర్పాటు చేశారు.

మైసమ్మ ఆలయంలో భక్తుల సందడి

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండలంలోని మైలారంలోని కొచ్చరి మైసమ్మ ఆలయంలో శుక్రవారం భక్తుల సందడి నెలకొంది. దీనిలో భాగంగా ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారికి కొబ్బరికాయలు కొట్టి,నైవేద్యాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

వైభవంగా పెద్దమ్మ, పెద్దిరాజుల కల్యాణం



భిక్కనూరు : మండంలోని బస్వాపూర్‌లో వనదుర్గ పెద్దమ్మ, పెద్దిరాజుల కల్యాణ మహోత్సవాన్ని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. 27వ వార్షికోత్సవం సందర్భంగా కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ సంత్ రోహిదాస్ జయంతి



బాన్సువాడ : శ్రీ సంత్ రోహిదాస్ మహరాజ్ జయంతిని శుక్రవారం బాన్సువాడలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని రోహిదాస్ సంఘ భవనంలో రోహిదాస్ మహారాజ్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రోహిదాస్ సంఘం అధ్యక్షులు మిల్కికర్ నడిపి బసవలింగం మాట్లాడుతూ ప్రతీ రోహిదాస్ కులస్తుడు సంత్ రోహిదాస్ చూపిన బాటలోనే నడవాలన్నారు. కులస్తులు గంగారం, బలరాం ఉన్నారు.

సంక్షిప్తం

బాధిత కుటుంబానికి పరామర్శ

లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని కంచుమల్ గ్రామానికి చెందిన దయ్యాల రాజు వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. శుక్రవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహనరావు కంచుమల్ గ్రామానికి వెళ్లి మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

తాడ్వాయిలో..

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని బ్రహ్మాజీవాడిలో శుక్రవారం బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే సురేందర్ పరామర్శించారు. ఇటీవల కురిసిన గాలి దుమారంకు రేకుల షెడ్డు కూలీ పశువులు ధ్వంసం విషయం తెలిసిందే. ఆయన వెంట వైస్ఎంపీపీ నర్సింములు, మాజీ సర్పంచ్ జ్యోతి, నాయకులు రవిందర్‌రెడ్డి ,ధర్మారెడ్డి, రమేష్‌రావు, నారాయణ గ్రామ పెద్దలు ఉన్నారు.

డుమ్మా ఉపాధ్యాయులపై విచారణ చేయాలి

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి జిల్లాలో కొంత మంది ఉపాధ్యాయులు విధులకు డుమ్మాలు కొడుతూ తమ సొంత వ్యాపారాలు చేసుకుంటున్నారని వీరిపై డీఈవో విచారణ జరిపాలని తెలంగాణ అవినీతి వ్యతిరేక వేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్ పి.విజయరామరాజు శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మద్నూర్ ఎంఈవో, ఓ ఎస్జీటీ ఉపాధ్యాయురాలు, హన్మాజీపేట హెచ్‌ఎం, ఇంగ్లిష్ స్కూల్ అసిస్టెంట్, తాడ్వాయి సందివాడ హైస్కూల్, పోల్కంపేట, భిక్కనూర్, దోమకొండ మండలాల్లో కొందరు ఉపాధ్యాయులు విధులకు తరుచు గైర్హాజరు అవుతు విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారన్నారు.

బొమ్మన్‌దేవ్‌పల్లిలో సామూహిక శ్రీమంతాలు



నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండలంలోని బొమ్మన్‌దేవ్ పల్లిలో శుక్రవారం స్థానిక అంగాన్వాడి కేంద్రంలో సామూహిక శ్రీమంతాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు ఆరోగ్య సూచనలు చేశారు. అదే విధంగా చిన్నారులకు అన్నప్రాసన, ఎర్లీ చైల్డ్ ఎడ్యుకేషన్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్ వైజర్ వాణి,అంగన్వాడీ టీచర్లు గౌతమి, గర్భిణులు బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

గర్గుల్‌లో పుస్తె మట్టెల వితరణ

కామారెడ్డి రూరల్ : మండల్ గర్గుల్‌లో ఉప్పరి లింగం కుమార్తె రాధిక వివాహానికి గ్రామ రాజా మాజీ సర్పంచ్ చింతల రవితేజ గౌడ్ పుస్తెమట్టెలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నిస్సీ, సంతోష్, అశోక్ రెడ్డి, నర్సింలు, ప్రవీణ్, ప్రశాంత్, వంశీ, సంతు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

ఓటుహక్కును వినియోగించుకోవాలి

బాన్సువాడ రూరల్ : ఓటుహక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని బాన్సువాడ నూతన ఆర్డీవో రమేష్‌రాథోడ్ కోరారు. శుక్రవారం కోనాపూర్ గ్రామం జెడ్పీహైస్కూల్‌లోని పోలింగ్ బూత్‌లను ఆయన పరిశీలించారు.మార్పులు, చేర్పులకు, పేర్లు, వయస్సు, నివాసం తప్పులను సరిచేసు కోవడానికి అవకాశం ఉందన్నారు.